జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, ఫిబ్రవరి 26, 2024 పేజీలు 06




### వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులపై
# నేతల కన్ను

- రిజర్వేషన్లు ఖరారు చేసిన ప్రభుత్వం
- ఈసారి అధిక స్థానాలు ఓసీలకు కేటాయింపు
- పదవుల కోసం ఎమ్మెల్యేల చుట్టూ ఆశావాహుల ప్రదక్షిణలు
- జిల్లాలో మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) : రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్లకు పాత కమిటీలు రద్దు చేసి నూతన కమిటీల ఏర్పాటుకు రిజర్వేషన్లను ప్రకటించడంతో ఈ పదవులపై నాయకులకు ఆశలు చిగురిస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ మార్కెట్లకు పాలక వర్గాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాలతో సంబంధిత శాఖాధికారులు రిజర్వేషన్లు ఖరారు చేశారు. నూతన కమిటీల పదవీ కాలం రెండు సంవత్సరాలతో పాటు ఆరు నెలల చొప్పున రెండుసార్లు పదవీ కాలాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇన్చార్జి మంత్రులు సిఫార్సు చేసిన వారిని నియమించే అవకాశం ఉంది. దీంతో ఆశావాహులు ఎమ్మెల్యేలు, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రానున్న మార్చి నెలలో లోక్ సభ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున ఆలోపే నూతన మిగతా 2లో..

# ఇరిగేషన్ అధికారులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీక్ష

- చెక్ డ్యాముల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- వర్షాకాలం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి
- కోతకు గురైన చెరువులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా నీటిపారుదల శాఖ అధికారుల తో ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ క్యాంపు కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. గత వర్షాకాలంలో కురిసి న భారీ వర్షాల కారణంగా వరదలకు మూల వాగుపై నిర్మించిన చెక్ డ్యాంల దగ్గర వరదకు దెబ్బతిన్న పొలాలు భవిష్యత్తులో మళ్లీ వరద తాకిడికి ఇబ్బంది కాకుండా పర్యవేక్షణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. కొనరావుపేట మండ లం నిజామాబాద్,మామిడిపల్లి గ్రామల మధ్యలో నిర్మించిన చెక్ డ్యామ్ దగ్గర మరొకసారి వరద గురికాకుండా కట్టల నిర్మాణం, చెక్ డ్యామ్ ఎత్తు తగ్గింపు గురిం చి విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వే ములవా డ మండలం బొల్లారం, లింగంప ల్లి మధ్య నిర్మించిన చెక్ డ్యాం, జయవరం మిగతా 2లో..

### అకాల వర్షం
# అన్నదాత ఆగం

- నేలకొరిగిన మొక్కజొన్న పంట
- కంకి వేసే దశలో నెలకొరిగిన మొక్కజొన్న
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

జమ్మికుంట, ఫిబ్రవరి25( ప్రజా జ్యోతి ) : అకాలంగా వచ్చిన వర్షం అన్నదాతలను ఆగమాగం చేసింది. ఆరుగాలం కష్టించి పంటలను సాగు చేస్తున్న రైతులకు అకాల వర్షం పిడుగు పాటుగా మారింది. ఈ వర్షంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు.. ఇల్లందకుంట మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంట నేల కొరిగిందని కంకి వేసే మొక్కజొన్న పంట నేల కూలటంతో రైతులు కన్నీటి పర్యంతులవుతున్నారు. ఇల్లందకుంట మండలంలోని మిగతా 2లో..





### అపన్న హస్తం కోసం
# ఎదురుచూపు!

- ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో ఆసుపత్రిలో కుమారుడికి వైద్యం
- ఆసుపత్రి నుంచి డిశ్చార్జికి డబ్బులు లేక సతమతం
- కుమారుడి కోసం తల్లడిల్లుతున్న తల్లిదండ్రులు
- దాతల సహాయం కోసం ఎదురుచూపులు

6 లో..

# బహిరంగంగా మద్యం సిట్టింగులు

**రాత్రి అయితే చాలు పట్టణంలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న యువకులు**
**ఇదేంటని అడిగితే చాలు వారిపైకి దాడి చేస్తున్న వైనం..**
**పట్టణంలో గల్లీల్లో తాగుతున్న మద్యాన్ని అరికట్టాలని ప్రజల విజ్ఞప్తి..**

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంతోపాటు జాతీయ రోడ్డుకు ఇరువైపులా బహిరంగ మద్యం సిట్టింగులు నడుస్తుండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంకాలమైందంటే చాలు ప్రధాన రహదారిలోనీ కూడళ్ల వద్ద మందుబాబుల తాగుడు ఎక్కువ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తినుబండారాల బండ్లు, సోడా బండ్లు, చిన్న చిన్న హోటల్లు, దాబాలు మద్యం ప్రియులకు అడ్డాలుగా మారుతున్నాయి నిబంధనలకు వ్యతిరేకంగా పలు హోటలలో మధ్యమ మ్ముతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు అంటి అంటనట్టు వ్యవహరించడం శోచనీయం. ఇదిలా ఉంటే పట్టణంలో పలు గల్లీల్లో పెద్దపెద్ద ఇండ్ల వద్ద కొందరు యువకులు కూర్చొని విలాసవంతంగా తాగుతూ ట్యూషన్లకు వెళ్లే విద్యార్థినిల ను, మ హిళ ల ను, పోకిరి చేష్టలతో వేధిస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా మహిళలు ప్రధాన రహదారులపై నడిచే వెళ్లడానికి జంకుతున్నారు. అంతేకాకుండా మిగతా 6లో..



## అకాల వర్షం అన్నదాత ఆగం

మొదటిపేజీ తరువాయి..

సిరిసేడు గ్రామంలో శనివారం కురిసిన వర్షానికి, భారీగా వీచిన గాలికి మొక్కజొన్న మొత్తం నేలమట్టం అయింది.. దీనితో ఆరుగాలం కష్టపడ్డ రైతుకు కన్నీళ్లే మిగిలాయి. దుక్కి దున్నిన మొదలు.. పంట చేతికి వచ్చే దాక చంటిబిడ్డలా కాపాడుకున్న పంట వర్షానికి పాడైపోవడంతో ఆ రైతులు రోదిస్తున్నారు. సిరిసేడు గ్రామానికి చెందిన పుట్ట లింగయ్య, కట్కూరి నాగరాజు,సంపత్,గుండారపు స్వామి,నెరేళ్ల తిరుపతి, బీనవేని కొమురయ్య కు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలో సుమారు 70 శాతం నేలకొరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు... మొక్కజొన్న పంట తల చుంచు వేస్తూ కంకి ప్రారంభ దశలో ఉండగానే నేలకొరిగిందని భవిష్యత్తులో మళ్లీ కంకి అయ్యేటువంటి అవకాశం తక్కువ ఉందని, దీనిని వ్యవసాయ అధికారులు ధ్రువీకరించి ప్రభుత్వం నుండి నష్ట పరిహారాన్ని అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను, ప్రభుత్వాన్ని వేడుకున్నారు..మొక్కజొన్న కంకుల దశలో ఉన్న సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షానికి పంట మొత్తం నేలకు ఒరగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని పరిహారం చెల్లించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కొత్త పెల్లిలో జరిగే అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### మాజీ ఉపసర్పంచ్ బి .ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి



కొత్తపెల్లి /ఫిబ్రవరి 25,( ప్రజా జ్యోతి) కొత్తపల్లి పట్టణంలో నేడు ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బి.ఆర్. ఎస్ పార్టీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపల్లి పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా పద్మశాలి సేవా సమాజం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమానికి పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులపై నేతల కన్ను

మొదటిపేజీ తరువాయి..

పాలక మండళ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

**జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు ఖరారు**

జగిత్యాల జిల్లాలో మొత్తం 13 మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్లు ప్రకటిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాల మార్కెట్ కు బీసీ మహిళ, మెట్ పల్లి మార్కెట్ కు ఓసీ, కోరుట్లకు ఓసీ, గొల్లపల్లికి బీసీ, ధర్మపురికి ఓసీ, మల్యాలకు ఓసీ, కథలాపూర్ ఓసీ మహిళ, మేడిపల్లి బీసీ, మల్లాపూర్ బీసీ, ఇబ్రహీంపట్నం ఓసీ, పెగడపల్లి ఓసీ, వెల్గటూర్ ఓసీ, రాయికల్ బీసీ మహిళాగా ఖరారు చేసింది. కాగా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవుల్లో ఎక్కువ శాతం ఓసీలకు కేటాయించడం విశేషం.

**మార్కెట్ కమిటీ పదవులకు నిబంధనలు ఇలా!**

తెలంగాణ మార్కెట్ చట్టం 1968 సెక్షన్ 5 (1) ప్రకారం 18 మంది సభ్యులతో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు చేయాలి. ఇందులో మార్కెట్ కమిటీ పరిధిలో ఉండే 12 మంది రైతులు ఉండాలి. దీంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల నుంచి కనీసం ఐదుమంది సభ్యులు ఉండాలి. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలు ఉండాలి. వ్యవసాయ మార్కెట్ పరిధిలో లైసెన్స్ పొందిన వ్యాపారులు ఇద్దరు, సహకార సంఘాల నుంచి ఒకరు, జిల్లా మార్కెటింగ్ శాఖాధికారి, వ్యవసాయంతో పాటు అనుబంధ శాఖాధికారి ఒకరు, మార్కెట్ పరిధిలోని గ్రామ సర్పంచ్ లేదా పురపాలక సంఘ చైర్మన్లలో ఒకరు సభ్యులుగా ఉంటారు. 18 మందితో కూడిన పాలక వర్గాన్ని ఏర్పాటు చేసి స్థానిక ఎమ్మెల్యే లేదా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో మార్కెటింగ్ శాఖకు పంపిస్తారు. 12 మంది రైతుల్లో చైర్మన్, వైస్ చైర్మన్లు ఉండాలి.

**పదవుల కోసం ఆశావాహుల ప్రయత్నాలు**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండళ్ల ఏర్పాటుకు రిజర్వేషన్ ఖరారు కావడంతో ఆశావహులు ఎమ్మెల్యేలు, ఇంఛార్జి మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎవరికి వారే తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. ఎలాగైనా సరే మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేయడానికి సిద్ధమవుతున్నారు. ఎమ్మెల్యే, మంత్రి ఆశీస్సులు తమపైనే ఉండే విధంగా అవసరమైన దారులు వెతుక్కుంటున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేసిన విధానాన్ని వివరిస్తూ ఎమ్మెల్యేల దృష్టిలో పడేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

# బహిరంగంగా మద్యం సిట్టింగులు

మొదటిపేజీ తరువాయి..

పట్టణంలోని మినీ స్టేడియంలో, చిన్నపిల్లల పార్కులో పట్టణ శివారు ప్రాంతంలోని వెంకటరావుపేట రోడ్డు వైపు ఉన్న 16 నెంబర్ జాతీయ రహదారి ఇరువైపులా గల కాలి స్థలంలో మద్యం సిటింగులు, విందులు నడుస్తుంటాయి. సమీపంలో గల వైన్స్,హోటళ్ల నుంచి మందు ప్రియులకు అవసరమయ్యే వస్తువులను చిన్న పిల్లలు తీసుకువచ్చి ఇచ్చి ట్రిప్పులను పొందుతుంటారు. మందు ప్రియులు తప్ప తాగినా మైకంలో తాగిన బాటళ్లను రోడ్డుపైకి విసిరివేయడంతో వాటిని తప్పించబోయి వాహనదారులు అదుపుతప్పి పడిపోయినట్లు గాయాల పాలవుతున్నారని తెలిసింది. రాత్రి అయితే చాలు పట్టణంలోని పలు గల్లీలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న యువకులు. రాత్రి అయితే చాలు పట్టణంలోని పలు గల్లీలో యువకులు బిచ్చలవిడిగా మద్యం సేవిస్తూ రాత్రి రెండు అయినా గాని గల్లీల్లో ఇబ్బందులు చేస్తున్నట్లు సమాచారం.గల్లీల్లో పలువురు మహిళలు వారి ఇంటికి వెళ్లేటప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిసింది. అంతేకాకుండా ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో మహిళలు జంకుతున్నారు. ఇదేంటని మద్యం ప్రియులను ప్రశ్నిస్తే ప్రశ్నించే వారిపైకి మద్యం ప్రియుల దాడులు పలువాడల్లో ఇళ్ల గద్దెల పైన కూర్చొని మద్యం సేవిస్తున్న వారిని మద్యం సేవించవద్దని వార్డు ప్రజలు అడుగుతుండగా మద్యం తాగేవారు దాడులకు ప్రయత్నిస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు గల్లీల్లో విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న మద్యం ప్రియులను అరికట్టాలని పట్టణ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణంలోని పలు గల్లీల్లో రాత్రి అయితే చాలు గల్లీల్లో ఉన్న పెద్ద పెద్ద ఇండ్ల వద్ద గద్దెల పైన కూర్చొని విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇట్టి విషయంపై ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు అన్ని విధాలుగా పరిశీలించి గల్లీలో మద్యం సేవించకుండా గొడవలు కాకుండా అరికట్టాలని అధికారులను పలు వార్డుల ప్రజలు కోరుతున్నారు.



# ఇరిగేషన్ అధికారులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

దగ్గర నిర్మించిన చెక్ డ్యాం దగ్గర దెబ్బతిన్న పొలాలు, కోతకు గురైన పొలాలు తిరిగి యధాస్థితి కి తీసుకురావడనికి గల అంచనాలు రూపొందించడానికి చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన చెక్ డ్యాములకు సంబంధించి, మరిమడ్ల,నిమ్మపల్లి, కొండాపూర్,వెంకటరావుపేట, మామిడిపల్లి పరిదిలోని నిర్మాణంలో చెక్ డ్యాం లు సంబంధించి భవిష్యత్తులో వరదలకు ఇబ్బంది కాకుండా నిర్మాణాలను చేపట్టాల్సిందిగా ఆదేశించారు. వేములవాడ పట్టణ పరిధిలోగల మల్లారం ఆనకట్ట నుండి గుడి చెరువుకు వచ్చే కట్టు కాలువ బుడగజంగాల కాలనీ వద్ద కాలనీ ముంపు గురవుతున్న విషయాన్ని ప్రస్తావించి కాలువలో గల పూడికతీయుట, పై నుండి వచ్చే వరద మూలవాగులో వెళ్లి కలిసే విధంగా బుడగ జంగాల కాలనీ వద్ద నిర్మాణం చేపట్టాల్సిందిగా ఆదేశించారు. పట్టణంలో గల మురికి కాలువలు గుడి చెరువులో కలవకుండా మూలవాగు వరకు కాలువలు నిర్మించుట కొరకు వేములవాడ మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించి, అంచనాల రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో మధ్య మానేరు నుండి అప్పర్ మానేరు వరకు నీరందించే ప్యాకేజీ–9 కి సంబంధించి పనుల పురోగతి తెలుసుకొని సింగసముద్రం చెరువు నుండి అప్పర్ మానేరు ప్రాజెక్టు వరకు గల బ్యాలెన్స్ పనులను,మలకపేట రిజర్వాయర్ యొక్క కుడి ఎడమ కాలువలు పూర్తి అవ్వడానికి కావలసిన నిధుల విడుదల గురించి ముఖ్యమంత్రి తో చర్చించడానికి కావాల్సిన నివేదికనలను పరిశీలించారు. బ్యాలెన్స్ పనులను పూర్తి చేస్తే తక్షణం 20 వేల నుండి 30 వేల ఎకరాల వరకు ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని అధికారులతో చర్చించారు. కాగా ఈ సమావేశంలోనే బాల్కొండ డివిజన్ పరిధిలో ఉన్న రాళ్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ తూముని,రెండు కిలోమీటర్ల కాలువని ఈ జిల్లా పరిధిలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి అప్పగింత వల్ల నీటి యాజమాన్యం సులభంగా జరిగి ఎగువన ఉన్న బాల్కొండ నియోజకవర్గం లోని కోనాపూర్ గ్రామ ఆయకట్టుకి నీటిని అందించే బాధ్యతతో పాటు, వేములవాడ నియోజకవర్గం లోని భూషణ్రావుపేట్ ఊటపల్లి,చింతకుంట,కథలాపూర్ గ్రామల రైతులకి సాగునీరు అందించడం కోసం ఇంజనీర్ ఇన్ చీఫ్, నీటిపారుదల శాఖ, హైదరాబాద్ కి ఉత్తరం రాయాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకి సూచించారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకి కథలాపూర్, మేడిపల్లి భీమారం మండలాలలో కోతకి గురి అయిన చెరువుల మరమ్మత్తులకి సంబంధించి వివిధ స్థాయిలో ఉన్న అంచనాలని త్వరితగతిన ఆమోదించి వచ్చే వర్షాకాలం లోపు చెరువుల మరమ్మత్తులను పూర్తిచేయాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శివకుమార్, ఈఈ గంగం శ్రీనివాసరెడ్డి, ఈఈ అమరేందర్ రెడ్డి, సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

**చెక్ డ్యాముల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి**

కోతకు గురైన చెరువులకు వెంటనే మరరాజన్న సిరిసిల్ల జిల్లా నీటిపారుదల శాఖ అధికారులతో ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలకు మూలవాగుపై నిర్మించిన చెక్ డ్యాంల దగ్గర వరదకు దెబ్బతిన్న పొలాలు భవిష్యత్తులో మళ్లీ వరద తాకిడికి ఇబ్బంది కాకుండా పర్యవేక్షణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. కొనరావుపేట మండలం నిజామాబాద్,మామిడిపల్లి గ్రామల మధ్యలో నిర్మించిన చెక్ డ్యామ్ దగ్గర మరొకసారి వరద గురికాకుండా కట్టల నిర్మాణం, చెక్ డ్యామ్ ఎత్తు తగ్గింపు గురించి విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వేములవాడ మండలం బొల్లారం,లింగంపల్లి మధ్య నిర్మించిన చెక్ డ్యాం,జయవరం దగ్గర నిర్మించిన చెక్ డ్యాం దగ్గర దెబ్బతిన్న పొలాలు, కోతకు గురైన పొలాలు తిరిగి యధాస్థితి కి తీసుకురావడనికి గల అంచనాలు రూపొందించడానికి చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తయిన చెక్ డ్యాములకు సంబంధించి, మరిమడ్ల,నిమ్మపల్లి, కొండాపూర్,వెంకటరావుపేట, మామిడిపల్లి పరిదిలోని నిర్మాణంలో చెక్ డ్యాం లు సంబంధించి భవిష్యత్తులో వరదలకు ఇబ్బంది కాకుండా నిర్మాణాలను చేపట్టాల్సిందిగా ఆదేశించారు. వేములవాడ పట్టణ పరిధిలోగల మల్లారం ఆనకట్ట నుండి గుడి చెరువుకు వచ్చే కట్టు కాలువ బుడగజంగాల కాలనీ వద్ద కాలనీ ముంపు గురవుతున్న విషయాన్ని ప్రస్తావించి కాలువలో గల పూడికతీయుట, పై నుండి వచ్చే వరద మూలవాగులో వెళ్లి కలిసే విధంగా బుడగ జంగాల కాలనీ వద్ద నిర్మాణం చేపట్టాల్సిందిగా ఆదేశించారు. పట్టణంలో గల మురికి కాలువలు గుడి చెరువులో కలవకుండా మూలవాగు వరకు కాలువలు నిర్మించుట కొరకు వేములవాడ మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించి, అంచనాల రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో మధ్య మానేరు నుండి అప్పర్ మానేరు వరకు నీరందించే ప్యాకేజీ–9 కి సంబంధించి పనుల పురోగతి తెలుసుకొని సింగసముద్రం చెరువు నుండి అప్పర్ మానేరు ప్రాజెక్టు వరకు గల బ్యాలెన్స్ పనులను,మలకపేట రిజర్వాయర్ యొక్క కుడి ఎడమ కాలువలు పూర్తి అవ్వడానికి కావలసిన నిధుల విడుదల గురించి ముఖ్యమంత్రి తో చర్చించడానికి కావాల్సిన నివేదికనలను పరిశీలించారు. బ్యాలెన్స్ పనులను పూర్తి చేస్తే తక్షణం 20 వేల నుండి 30 వేల ఎకరాల వరకు ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని అధికారులతో చర్చించారు. కాగా ఈ సమావేశంలోనే బాల్కొండ డివిజన్ పరిధిలో ఉన్న రాళ్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ తూముని,రెండు కిలోమీటర్ల కాలువని ఈ జిల్లా పరిధిలో ఉన్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి అప్పగింత వల్ల నీటి యాజమాన్యం సులభంగా జరిగి ఎగువన ఉన్న బాల్కొండ నియోజకవర్గం లోని కోనాపూర్ గ్రామ ఆయకట్టుకి నీటిని అందించే బాధ్యతతో పాటు, వేములవాడ నియోజకవర్గం లోని భూషణ్రావుపేట్ ఊటపల్లి,చింతకుంట,కథలాపూర్ గ్రామల రైతులకి సాగునీరు అందించడం కోసం ఇంజనీర్ ఇన్ చీఫ్, నీటిపారుదల శాఖ, హైదరాబాద్ కి ఉత్తరం రాయాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకి సూచించారు. వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకి కథలాపూర్, మేడిపల్లి భీమారం మండలాలలో కోతకి గురి అయిన చెరువుల మరమ్మత్తులకి సంబంధించి వివిధ స్థాయిలో ఉన్న అంచనాలని త్వరితగతిన ఆమోదించి వచ్చే వర్షాకాలం లోపు చెరువుల మరమ్మత్తులను పూర్తిచేయాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శివకుమార్, ఈఈ గంగం శ్రీనివాసరెడ్డి, ఈఈ అమరేందర్ రెడ్డి, సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుడి మృతి పట్ల దిగ్భ్రాంతి



సిరిసిల్ల, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలో శనివారం స్వర్ణకారుడు శ్రీరామోజు కృపాచారి అనారోగ్యంతో మృతిచెందగా, స్వర్ణకార సంఘం నాయకులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృపాచారి మృతి బాధాకరమని, స్వర్ణకార సంఘానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు చేన్నోజు వెంకట స్వామి, ప్రధాన కార్యదర్శి వెగ్గలం గోపి, బులియన్ మార్కెట్ అధ్యక్షులు చొప్పదండి నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రమేష్, సుంకోజు రాజు, రఘు, రంజిత్, తదితర స్వర్ణకార సభ్యులు ఉన్నారు.

## తెరవే 8 వ రాష్ట్ర మహాసభల్లో పద్యకవి వెంకట్



మెట్ పల్లి ప్రతినిది ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి ,పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము జూనియర్ కళాశాల సంస్కృతో పన్యాసకులు,ప్రముఖపద్యకవి, వ్యాఖ్యాత బి.వెంకట్ హైదరాబాదులోని బషీర్ బాగులో గల ప్రెస్ క్లబ్ , ప్రజాకవి గద్దర్, ధిక్కార స్వరం నల్లెల రాజయ్య ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రచయితల వేదిక 8 వ రాష్ట్ర మహాసభల్లో పాల్గొని వివిధ ప్రక్రియల సాహిత్యం పై సందేశమిచ్చారు. తెలంగాణ అస్తిత్వము,తెలంగాణ సాహిత్యము నాడు, నేడు, తెలంగాణ ఉద్యమము నాడు నేడు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సామాజిక సమస్యలు మొదలగు విషయాలపై చర్చించారు. జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, ప్రముఖకవి, లోకకవి అందెశ్రీ,, తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లి వేంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రతినిధి నేరెళ్ళ హన్మంతు,సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, డా. కె. శ్రీనివాస్, ప్రొ. జయదేవ్ తిరుమలరావు, జూకంటి జగన్నాథం, ప్రొ సూరేపల్లి సుజాత, జూపాక సుభద్ర, ఉందిరానారాయణ ,గోపగానిరవీందర్, డా.సంగిశెట్టి శ్రీనివాస్ ,ప్రొ. కోదండరాం,కూకట్ల తిరుపతి, డా.సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, తదితర ముఖ్య అతిథులు పాల్గొని అమూల్యమైన సందేశాలను అందించారు.

## ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కథలాపూర్, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కథలాపూర్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముదిరాజు ఆత్మీయ సమ్మేళనంలో ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. తన గెలుపుకు ముదిరాజుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు. ముదిరాజులను బీసీ డి నుండి బీసీఏలో మార్చుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలిపినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్నివిధాలుగా ఆదుకుంటామని గత ప్రభుత్వం ముదిరాజులను పట్టించుకోలేదన్నారు. సూరమ్మ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజు సంఘ సభ్యులు గడీల్ల గంగప్రసాద్, లక్ష్మణ్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అజీమ్, తొట్ల అంజయ్య, హరిప్రసాద్, చెదలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్లో సందేశం**
**కరీంనగర్ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అభినందన సభ**



కరీంనగర్ ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తెలంగాణ ప్రజల సబ్బండ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం దిశగా చర్యలు చేపడుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ ముస్లిం జెఏసి ఆధ్వర్యంలో నగరంలోని కమాన్ చౌరస్తా వద్ద పీకాక్ ఫ్రైడ్ రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలు మంత్రుల ఆత్మీయ అభినందన సన్మాన సభ జేఏసీ కరీంనగర్ అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాలీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అత్యవసర కారణాలవల్ల హాజరు కాలేకపోయినా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సభను ఉద్దేశించి ఫోన్లో తన సందేశాన్ని లైవ్ లో వినిపించారు. నగరం లోడింగ్ మదీనా కాంప్లెక్స్ ప్రత్యేక ఉర్దూ డిఎస్సీ తెలంగాణ గురుకులాల్లో జేఎల్పి టిజిటి పోస్టుల్లో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ను ఉర్దూ విభాగంలో తొలగించుట ఆస్తులను కాపాడటం ముస్లింలకు విద్య ఉద్యోగ రాజకీయపరమైన రంగాల్లో ప్రాధాన్యతను కల్పించడం వంటి పలు అంశాల్లో ఉన్నటువంటి సమస్యలను అధిగమించి పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు ఈ మేరకు ముస్లిం జేఏసీ ప్రతినిధులు సభకు హాజరైన మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రాలను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని ఆత్మీయంగా సన్మానించారు సభకు హాజరు అయినటువంటి ముస్లిం ప్రతినిధులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తరలి వచ్చిన పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాలిద్ను ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫస్యుద్దీన్ నవాబ్ ను గజమాలతో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్, ముఫ్తి యునుస్ ఖాస్మి, మౌలానా అలీముద్దీన్ నిజామి, హాఫీజ్ రిజ్వాన్, కరీంనగర్ ఈద్గా మసీద్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రముఖ స్పెషల్ క్లాస్ ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ కమాలుద్దీన్, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, అబ్దుల్ మతిన్, హాఫీజుల్లాతోపాటు జేఏసీ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేనేని రోహిత్ రావు, సమద్ నవాబ్, ఖమరుద్దీన్, ఎండి తాజ్, వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో ముందు సాగాలి

**టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్**

జమ్మికుంట, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి): రోడ్డు ప్రమాదంలో ద్విచవాహనం అదుపుతప్పి తలకు గాయమైన వ్యక్తిని మానవతా దృక్పథంతో 108 కి కాల్ చేసి దగ్గరుండి చికిత్స కోసం టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ పంపించినట్లు తెలిపారు... ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 8:30 గంటలకు తన వ్యక్తిగత పనులపై కరీంనగర్ వెళ్లి పనులు పూర్తి చేసుకొని తిరిగి వస్తుండగా జమ్మికుంట ఇంటికి వస్తుండగా రంగాపూర్ బస్టాండ్ సమీపంలో చెల్పూర్ గ్రామానికి చెందిన కాసిడి మల్లారెడ్డి అనే వ్యక్తి ద్విచవాహనం అతి వేగంగా ప్రక్కన వెళ్తున్న వాహనాల్ని ఓవర్ టేక్ చేస్తూ వెళ్తుండగా గుర్తు తెలియని ద్విచక్రవాహనంకు డీ కొని అక్కడికక్కడే పడి తలకు తీవ్ర గాయం అయి రక్త స్రావం అవుతుంటే గమనించి రోడ్డు మధ్యలో పడి ఉండి తలకు తీవ్ర రక్త స్రావం అవుతున్న వ్యక్తిని రోడ్డు ప్రక్కకు ఎత్తుకెళ్లి పడుకోబెట్టామని అన్నారు.. వారి కుటుంబ సభ్యులకు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలియజేసి,జమ్మికుంటకు చెందిన తన మిత్రులకు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుపగా వారు వెంటనే 108 వాహనానికి ఫోన్ చేయగా 108 వాహనం



చేరుకుని ఘటన స్థలం నుండి ప్రమాదానికి గురైన వ్యక్తిని దగ్గరుండి చికిత్స కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పంపించినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో రాత్రి సమయంలో ప్రమాదం జరిగిన వ్యక్తికి దగ్గరుండి చికిత్స నిమిత్తం సహాయం చేసిన అంబాల ప్రభకర్ ని పట్టణ ప్రజలు అభినందించారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగిన క్రమంలో దగ్గరుండి వారికి వైద్య చికిత్స చేపించిన ఘనత అంబాల ప్రభాకర్ దాని కొనియాడారు..

# మంథని సిడిపిఓ అధికారి కార్యాలయంలో ఎం అంగన్వాడి ఆప్ ట్యాంపరింగ్

**వెలుగులోకి వచ్చినా కదలని యంత్రాంగం**

మంథని, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) మంథని సిడిపిఓ అధికారి కార్యాలయంలో అవినీతికి అక్రమాలకు అంతులేకుండా పోయింది. ఇక్కడి సిడిపిఓ తాను ఆడింది ఆటగా పాడింది పాటగా ప్రాజెక్టును పూర్తిగా తన గుప్పిట్లో పెట్టుకుని నడిపిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంథని ఐసిడిఎస్ లో ఎం అంగన్వాడి ఆప్ లో ఒక సూపర్వైజర్ జనవరి-2024 నెల ఆన్లైన్ ఆక్టివిటీ రిపోర్ట్ ని ఫిబ్రవరి 3వ తేదీ తర్వాత ట్యాంపరింగ్ చేసిన ఘటన వెలుగు చూసింది. సంఘటన వ్యవహారం వెలుగులోకి వచ్చి ఐదు రోజులు గడుస్తున్న ఈ వ్యవహారం ఎవరు చేశారు?ఏ సమయంలో చేశారు? ఎన్నిసార్లు చేశారు? అనే కోణంలో ఇంత వరకు ఎవరు విచారణ చేపట్టకపోవడం గమనార్హం. మంథని సిడిపిఓ అవినీతి వ్యవహారంలో కొత్త మలుపు. మంథని సిడిపిఓ పద్మశ్రీ ఎలాగూ తాను సస్పెండ్ లేదా సరెండర్ అవుతున్నానని తెలిసి తనపై ఫిర్యాదు చేసిన సూపర్వైజర్లపై ప్రతీకారం తీర్చుకునేందుకు సిద్ధమైంది. ప్రతీకార చర్యల్లో భాగంగా తానులేని మంథని ప్రాజెక్టులో తనపై ఫిర్యాదు చేసిన వారు కూడా ఉండద్దని ప్రతీకార చర్యగా సిడిపిఓ, డి దబ్ల్యు ఓ తో కలిసి ఒక కొత్త నాటకం మొదలు పెట్టింది. శనివారం రోజున సిడిపిఓ అవినీతికి మద్దతు పలికే ఆఫీసు స్టాఫు, కొందరు సూపర్వైజర్ లను జిల్లా కేంద్రంలోని డి డబ్ల్యూ ఓ ఆఫీస్ కి పిలిపించి సిడిపిఓ అవినీతి అక్రమాలపై పోరాడుతున్న సూపర్వైజర్లకు వ్యతిరేకంగా బలవంతంగా డి డబ్ల్యూ ఓ ఒక లెటర్ రాయించడం జరిగిందనీ విశ్వసనీయ సమాచారం.విచారణ సందర్భంలో ఆవేదనగా మాట్లాడిన అంశాలను దురుసుగా మాట్లాడిన కోణంలో సృష్టించి మిగతా ఆఫీస్ స్టాఫ్, సూపర్వైజర్లచే బలవంతంగా సంతకాలు చేయించారనే చర్చ జరుగుతోంది.సిడిపిఓ అవినీతికి మద్దతు తెలపడమే కాకుండా ఆ అవినీతిపై పోరాడుతున్న సూపర్వైజర్లపై ప్రతీకార చర్యలకు సిద్ధపడిన డి డబ్ల్యు ఓ వ్యవహారం అంతా అనుమానాస్పదంగా చర్చనీయాంశంగా మారింది.ఈ వ్యవహారంలో సిడిపిఓ అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న సూపర్వైజర్లకు మద్దతుగా మంథని ప్రాజెక్టు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లతో పాటు పలు ఉపాధ్యాయ సంఘాలు ,ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఉద్యమించుటకు సిద్ధమయ్యారు.ఇదే సందర్భంలో అవినీతి సిడిపిఓ కు మద్దతుగా ఉన్న ఆఫీస్ స్టాఫ్, కొందరు సూపర్వైజర్ల వ్యవహారం శంకించవలసి వస్తోంది.ఈ అవినీతిలో వీరి వాటా ఎంత ?అని ప్రాజెక్టులోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చర్చించుకోవడం పలువురికి విస్మయం కలిగిస్తోంది.



**విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వని**

# కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఏబీవీపీ మెట్ పల్లి నగర కార్యదర్శి కాసిపాక అరవింద్**



మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) : ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని వేధింపులకు గురి చేస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ మెట్ పల్లి నగర కార్యదర్శి కాసిపాక అరవింద్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఒక్కొక్క విధంగా విద్యార్థుల నుండి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు అని అన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో ల్యాబ్, కాలేజ్ డే అంటూ బలవంతంగా విద్యార్థుల నుండి డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. పరీక్షలు దగ్గర పడుతుండటంతో ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## తుమ్మనపల్లి రాజుకు ఘన సన్మానం



మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి) : బీసీ సంక్షేమ సంఘ మెట్ పల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి గా తుమ్మనపల్లి రాజు నూతనంగా నియామకం అయినందున ఆదివారం రాజును కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి సహదేవ్, పిప్పర రాజేష్,నాయకులు పోతు సత్యనారాయణ లు శాలువా తో ఘనంగా సన్మానించారు.

# వికలాంగులకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

**బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో వికలాంగులకు ఉద్యోగాలివ్వలేదు**

**కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం**

కరీంనగర్, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని ఇందిరా భవన్ లో కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియజకవర్గాల కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రివ్యూ సమావేశానికి ఆదివారం ముఖ్య అతిథిగా మానకొండూరు శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దివ్యాంగులకు కాంగ్రెస్ పెన్షన్ ప్రారంభించిందని, గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ, దివ్యాంగులకు ఎవరికి ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం రోజున ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కెసిఆర్ హాజరవలేదని, వికలాంగులను ఉద్దేశించి మరుగుజ్జులు అని సంబోధించి వికలాంగుల మనోభావాలను కించపరిచారని గుర్తుచేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు అండగా ఉంటుందని, వికలాంగులకు పెన్షన్లు 3000 రూపాయల నుండి 6000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. మరియు కాంగ్రెస్ హయాంలో వికలాంగులకు టెలిఫోన్ బూతులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని, ఉమ్మడి జిల్లా నుండీ హాజరైన 250 మంది వికలాంగులు విభాగము ప్రతినిధుల సమక్షంలో 6తీర్మానాలు ప్రవేశ పెట్టి ఆమోదించారన్నారు. మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లు మొలతాడు కట్టి ఉంటే గత పది యేండ్లలో జరిగిన వికలాంగుల సంక్షేమంపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. గత పది యేండ్ల లలో వికలాంగుల సంక్షేమన్నీ నాశనం చేసింది కెసిఆర్ అన్నారు. టీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో జిల్లాకోవికలాంగుల స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చి ఆ మాట నెరవేర్చక పోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఏర్పడిన వికలాంగుల స్టడీ సర్కిల్ ను మూసివేసిన పాపాత్ముడు కెసిఆర్ అన్నారు. టీఆర్ఎస్ మేనిఫెస్టో లో వికలాంగులకు హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పి ఇయ్యకుండ మోసం చేసిందని, ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖను మహిళ శిశు సంక్షేమ శాఖలో విలీనం చేసి వికలాంగుల సంక్షేమం పై గొడ్డలి మోపిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన వికలాంగుల వాహనాలకు ఇచ్చే సబ్సిడీనీ, అంత్యోదయ కార్డులను ఎత్తివేసిన నీచపు చరిత్ర కెసిఆర్ దే అన్నారు. ఏ నెల పెన్షన్ ఏ నెల వస్తుందో కూడా తెలియకుండా వికలంగులను వితంతువులకు, వృద్ధులను పోస్ట్ ఆఫీస్ ల చుట్టూ తిప్పుకొని, వారిలో కొంత మంది చావులకు కారణమైన దుర్మార్గుడు కెసిఆర్ అన్నారు. వికలంగుల హక్కుల చట్టం 2016నీ నిర్లక్ష్యం చేసింది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. వికలాంగుల హక్కుల చట్టాన్ని అమలు పరచి ఆచరించాల్సిన స్థానంలో ఉన్న కెసిఆర్ అది మరిచిపోయి ఎన్నికల కమిషన్ సైతం కుంటి, గుడ్డి,మరుగుజ్జు అనే పదాలను వాడొద్దని, అదే పదాలు వాడి వికలాంగులను అవమానించినది కెసిఆర్, కేటీఆర్ కాదా అని నిలదీశారు. దమ్ముంటే ధైర్యం ఉంటే, నీతి ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో 6తీర్మానాలు ఆమోదించారు. కాంగ్రెస్





పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ గా గత అసెంబ్లీ ఎన్నికలలో చేపట్టిన విజయ సంకల్ప యాత్రని ఉమ్మడి జిల్లాలో విజయవంతం చేసి 8 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవటానికి అవిశ్రాంతంగా శ్రమించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, త్వరలోనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ గ్యారంటిలను రెండు నెలల్లోనే అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కార్పొరేషన్ చైర్మన్ ల పదవుల భర్తీలో గత 8 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ తరుపున అనేక ఉద్యమాలు చేసిన, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాటానికి రాష్ట్రం మొత్తం విజయ సంకల్ప యాత్ర చేసిన రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య సూచనతో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగంలో పని చేసిన వికలాంగులకు ప్రాధాన్యం ఇచ్చి పదవులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే మొదటి ఉద్యోగం వికలాంగురాలు రజినీకి ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో వికలాంగుల కు 6000 పెన్షన్, మిగిలిన వర్గాలకు 4000 పెన్షన్,వికలాంగులకు ఉచిత ప్రయాణం,బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ,హక్కుల చట్టాన్ని అమలు వంటి అంశాలను మేనిఫెస్టో లో చేర్పించటానికి కారకులు అయిన ముత్తినేని వీరయ్యకి అమలు పరచటానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్,పెద్దపల్లి పార్లమెంట్ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యంత మెజార్టీ తో గెలవటానికి కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకులు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, టీపీసీసీ అధికార ప్రతినిధి మేనేనీ రోహిత్ రావు హాజరై, తన వంతు సహాయంగా బోధన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి నాయకులు రహమత్ హుస్సేన్ , రామిడి రాజిరెడ్డి,కరీంనగర్ డిసిసి సమన్వయకర్తలు మొగిలి లక్ష్మయ్య, నందగిరి జగదీశ్వర చారి, గ్రేటర్ హైదరాబాద్ వికలాంగుల విభాగం చైర్మన్ దేశ గాని సతీష్, అబ్దుల్లా అజీజ్, కంది నాగరాజు, సంపత్ , ఏన్నం శ్రీనివాస్, దివ్యాంగులు పాల్గొన్నారు.



## కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల లో సివిల్ సర్వీసెస్ శిక్షణపై అవగాహన సదస్సు

కొత్తపల్లి /ఫిబ్రవరి 25 ,(ప్రజా జ్యోతి) సివిల్ సర్వీసెస్ శిక్షణ పొందడానికి పేద,మధ్యతరగతి,ఉన్నత కుటుంబాల్లోని విద్యార్థుల్లో ఎలాంటి తారతమ్యాలు లేవని ఆత్మ నిబ్బరంతో కష్టపడి చదివినట్లయితే ప్రతీ విద్యార్థి అనతి కాలంలో అనుకున్న లక్ష్యం సాధించగలుగుతారని నారాయణ సివిల్స్ అకాడమీలో శిక్షణ పొంది కరీంనగర్ జూనియర్ సివిల్ జడ్జి గా బాధ్యతలను నిర్వహిస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన దామెర్ల ప్రీతి విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి నారాయణ సివిల్స్ అకాడమీ లోని శిక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ సివిల్స్ అకాడమీ డీన్ ఏ.మనోజ్ కుమార్ ఏజి యం సింగారెడ్డి ,ప్రిన్సిపల్ మంజులరెడ్డి ,కరీంనగర్ నారా తయణ జూనియర్ కళాశాల,ఏజియం ఎస్. తిరుపతి అసోసియేట్ డీన్ కె. రమేష్ రెడ్డి , ప్రిన్సిపల్ ఆర్.సీతారామరాజు ,కరీంనగర్ నారాయణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ రెడ్డి , అధ్యాపక బృందం, మార్కెటింగ్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీకి సత్కారం

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీని హైదరాబాద్ లోని వారి నివాసంలో ముస్లిం మైనారిటీ నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అజ్మతుల్లా హుస్సేనీని పూలబోకే అందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోతె రాజిరెడ్డి, ఎండీ సలీం, అహమ్మద్ అమీర్ ఖాన్ పాల్గొన్నారు.

## గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి 125 కోట్లు మంజూరు

**హర్షం వ్యక్తం చేస్తున్న మంథని వర్తక వాణిజ్య సంఘాలు**

**ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంథని కి మహర్దశ**

మంథని, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) మంథని పట్టణ సమీపం లోని గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి 125 కోట్లు, మలహార్ రావు మండలం కొయ్యూరు నుండి రుద్రారం వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి 20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐటీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో నిధులు మంజూరు చేసింది. మంథని అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు మంథని యోగవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తో మంథని – శివ్వారం మధ్య గోదావరి నది పై వంతెన నిర్మాణానికి 125 కోట్ల రూపాయల



నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మంథని పట్టణ ప్రాంత అభివృద్ధికి వంతెన నిర్మాణంతో రెండు జిల్లాల మధ్య రాకపోకలకు దూరం తగ్గి వర్తక వాణిజ్యాలు పెరగనుండడంతో ప్రజలు, వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంథని నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్న దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఖని లో ముఖ్య మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

గోదావరిఖని, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) రామగుండం కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయించడం పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్‌బాబు,రామగుండం ఎం ఎల్ ఏ మక్కాన్‌సింగ్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్,నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.126కోట్లు సీఎం గ్రాంట్స్ రూ.10కోట్లు, డీఎంఎఫ్‌టీ నుంచి రూ.16కోట్లు, మున్సిపల్ గ్రాంట్స్ క్రింద రూ.100కోట్లు మంజూరు చేయడం అభినందనీయమన్నారు.గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో రామగుండం ప్రాంతాన్ని బీఆర్ఎస్ పాలకులు నిర్వీర్యం చేశారని, కేవలం పేపర్‌లలో ప్రకటనలకే పరిమితమై అంకెల గారడీ చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజా పాలన రూ.126కోట్లు రామగుండం అభివృద్ధికి మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీ తో పాటు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ దక్కిందన్నారు. ఎన్నికల్లో మక్కాన్‌సింగ్ గెలిస్తే ఏమి చేయడని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రచారం చేశారని, మక్కాన్‌సింగ్ పనితనానికి ఇది నిదర్శనమన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను తొలగించేందుకు, రామగుండానికి పూర్వవైభవానికి తీసుకురావడానికి నూతన పవర్ ప్రాజెక్టుల కోసం మక్కాన్‌సింగ్ ప్రయత్నం చేస్తున్నాడన్నారు. గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎండీ ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, పాతిపెల్లి రవి, పెండ్యాల మహేష్, బొమ్మక రాజేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శంకర్, గట్ల రమేష్,



తాళ్లపెల్లి యుగంధర్, చుక్కల శ్రీను, దాసరి సాంబమూర్తి, ఉమాదేవి, అనుమ సత్యనారాయణ, పంజా శ్రీను, గడ్డం శేఖర్, దూళికట్ట సతీష్, ఫజల్, నజీమోద్దీన్, ఉదయ్ రాజ్, నజీమ్, మారెంగుల రమేష్, మాలెం మధు, అబిద్, శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడి రవి, గడ్డం శ్రీను, గుంపుల తిరుపతి, బోడకుంట రజిత, గపూర్, కుంట సది, చెరుకు శంకర్, చంద్రమోహన్ పాల్గొన్నారు.



## కేంద్రమంత్రిని కలిసిన జీఎంలు

రామగిరి, 25 (ప్రజాజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ ఖోడాభాయ్ రూపాలా ఆదివారం రామగిరి అతిథి గృహానికి వచ్చిన సందర్భంగా ఏ.పి.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు, ఇంచార్జీ ఆర్జీ-3 జీ.ఎం ఎన్. రాధాకృష్ణలు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వారితో పాటు ఎస్ఓటు జీఎం జీ.రఘుపతి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా పిఎంకె ఫౌండేషన్

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



జమ్మికుంట, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి): జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ఏం డి ముస్తఫా శనివారం రోజున అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుని కుటుంబానికి రూ 5000 ఆర్థిక సహాయం అందజేశారు. మృతి చెందిన వ్యక్తి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, గిరివేన రాజయ్య యాదవ్, తాటిగంటి వీరస్వామి, మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్, గండి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార సహకార సంఘం సమస్యలపై కేంద్ర మంత్రికి వినతి పత్రం

### పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు/ డైరెక్టర్: పోతరవేణి క్రాంతి కుమార్



మంథని, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘం సమస్యలపై కేంద్ర మత్స్యశాఖ సహాయ మంత్రి పురుషోత్తం రూపాల ను పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు/ డైరెక్టర్ పోతర వేణి క్రాంతి కుమార్ మర్యాద పూర్వకంగా బిజెపి జిల్లా అధ్యక్షులు చంద్రపట్ల సునీల్ రెడ్డి నేతృత్వంలో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మత్స్య సహకార సంఘానికి సంబంధించిన పలు సమస్యలు వివరించడం జరిగిందనీ పోతరవేణి క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ భక్తుడికి అప్పగింత

కొడిమ్యాల,ఫిబ్రవరి 24,(ప్రజాజ్యోతి):పోగొట్టుకున్న ఫోన్‌ను భక్తుడికి కేవలం కొద్ది నిమిషాల్లో అప్పగించి పోలీసులు శభాష్ అనిపించుకున్నారు.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతరకు వచ్చిన ఓ భక్తుడు,దర్శన సమయంలో ఫోన్ ఎక్కడో పడిపోయిందని జాతర వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్రమత్తమైన ఎస్సై సందీప్ సిబ్బందితో కలిసి పరిసర ప్రాంతాల్లో పర్యవేక్షించి,పోగొట్టుకున్న ఫోన్ ని గుర్తించి తిరిగి భక్తుడికి అందించడం జరిగింది.దీంతో భక్తుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు.

# ఎన్నికల హామీలు నెరవేరుస్తాం

### మంత్రి శ్రీధర్ బాబు హయాంలో శరవేగంగా అభివృద్ధి

మంథని టౌన్, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : ఎన్నికల హామీలను నెరవేర్చి మంథని ప్రాంతాన్ని శర వేగంగా అభివృద్ధి చేయడం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల శాక అధ్యక్షుడు అయిలి ప్రసాద్, ప్రచార కమిటీ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ లు పేర్కొన్నారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపి స్తామని, భవిష్యత్తు కాలంలో అభివృద్ధికి మంథని ఉదాహరణగా నిలుస్తుందన్నారు. గెలిచిన 80 రోజుల్లోనే మంథని నియోజకవర్గాన్ని తెలంగాణ ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి బాట పట్టించారన్నారు. అసాధ్యం అనుకున్న గోదావరి పై వంతెన నిర్మాణం సుసాధ్యం చేసిన ఘనత శ్రీధర్ బాబుకి దక్కుతుందన్నారు. రూ. 125 కోట్లతో





మంథని గోదావరి తీరం నుండి శివ్వారం వరకు బ్రిడ్జి నిర్మాణం తీసుకొచ్చి, మంథని అభివృద్ధికి శ్రీధర్ బాబు పునాదులు వేశారని వారు పేర్కొన్నారు. పెద్దపల్లి - కాటారం ప్రధాన రహదారి నిర్మాణం, మంథనిలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు. ఎన్నికల్లో పేర్కొన్న హామీలే కాకుండా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోని సాధ్యమవుతాయని, నూతనంగా నిర్మాణం చేపట్టబోయే బ్రిడ్జికి శ్రీపాద వారధి అని నామకరణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావుకు తెలంగాణ ప్రభుత్వం అరుదైన గౌరవం కల్పించిందని, మార్చి 2 న ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపడం చాలా ఆనందకరమైన విషయమని వారు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు పోలు శివ, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, డిసీసీ కార్యదర్శి కూడుదల వెంకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కిసాన్ సెల్ నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంథని సురేష్, ఎల్లంకి వంశీ, గూండా రాజు, ఊరకొండ గణేష్, ఓదెల్, దొరగొర్ల శ్రీనివాస్, ఉట్ల అనిల్, పోరండ్ల రంజిత్, సింగారపు కిష్టయ్య, మద్దెల రాజయ్య, బడికెల మనోజ్, మైనార్టీ నాయకులు ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వాణి విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు

వేములవాడ, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని వాణి విద్యాలయ హైస్కూల్ 29వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గత సంవత్సరం పదవ తరగతిలో 10/10 జిపిఎ సాధించిన ఆర్ రుషిత పుష్పగుచ్చాలు అందజేసి, పదివేల రూపాయల పారితోషకం అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఉపాధ్యాయులు బోధించే పాఠాలు భవిష్యత్తు కోసం బాటలు పడతాయన్నారు. పిల్లలకు పలక బలపం పట్టించాలని, విద్యార్థులకు తరగతి గదిలో ఉజ్వల భవితకు పునాదులు పడతాయని అన్నారు. పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దా పడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థినీ,





విద్యార్థులు ఉపాధ్యాయుడు బోధించే పాఠాలను శ్రద్ధగా విని భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని ఆకాంక్షించారు. పాఠశాల కరస్పాండెంట్ బి అనంతరెడ్డి మాట్లాడుతూ వాణి విద్యాలయం 1995లో స్థాపించి ఇప్పటికీ 29 సంవత్సరాలు గడిచిన సందర్భంగా తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి



కారి బన్నాజీ, కరస్పాండెంట్ పిల్లి మహేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా ట్రస్మ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బింగి మహేష్, శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ బి.రాము, వాణి విద్యాలయం హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ నవీన్ కుమార్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

### ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక కొనుగోలు చేయాలి జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి

జమ్మికుంట, ఫిబ్రవరి25( ప్రజా జ్యోతి): జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన పలువురు ఇసుక ట్రాక్టర్ యజమానులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రవి మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తూ అడ్డుకుంటున్న పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన విలాసాగర్ గ్రామానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మానేరు పరివాహక ప్రాంతం నుండి



అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇందులో ఎవరికి ఎలాంటి మినహాయింపు లేదని చట్టం దృష్టిలో అందరూ సమానమే అని ఆయన తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే ఆ వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని గతంలో క్రిమినల్ కేసు నమోదు ఉన్న వ్యక్తులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అక్రమ ఇసుక రవాణా దారులను హెచ్చరించారు. ఇసుక కావాల్సిన వారు ప్రభుత్వ నిబంధనల మేరకు మీ సేవలో డబ్బులు చెల్లించి ఇసుక రీచ్ ల నుండి తెప్పించుకోవాలని అక్రమ ఇసుక రవాణాలను ప్రోత్సహించవద్దని ఆయన మండల ప్రజలకు తెలిపారు.

# టిఆర్ఎస్ పార్టీపై,నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు

### మెట్ పల్లి వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి ) : టిఆర్ఎస్ పార్టీ తో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకుల పై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని మెట్ పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర రావు అన్నారు. ఆదివారం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మొన్న జరిగిన సాధారణ ఎలక్షన్ లో కోఆప్షన్ పన్నాల మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కోవర్టుగా ఉండి పార్టీ అంతర్గత విషయాలను కాంగ్రెస్ పార్టీకి అందజేయడం జరిగిందన్నారు. ఈ విషయము పలుమార్లు జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దృష్టికి తీసుకుపోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా అధ్యక్షుడు మందలించడం కూడా జరిగిందని అయినప్పటికీ తీరు మార్చుకోలేదని అన్నారు.అంతేకాకుండా మున్సిపల్ చైర్మన్ భర్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల దానిపై టిఆర్ఎస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామన్నారు. ఆరోపణ రుజువు చేయాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంటనే జిల్లా అధ్యక్షుని ఆదేశాల మేరకు పన్నాల మాధవరెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా కోఆప్షన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కౌన్సిలర్ లు మొరపు గంగాధర్, లంక గంగాధర్, పురుషోత్తం, ఉజాగిరి శ్రీనివాస్, రాజారాం, కొమిరెడ్డి శ్రీనివాస్, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, మార్గం హనుమాన్లు ,జియా, శ్రీనివాస్ లతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## కొండగట్టు మెట్ల దారిలో
# ఉరి వేసుకుని ఆత్మహత్య

మల్యాల, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి ఆదివారం మెట్ల దారి గుండా వెళ్తున్న కొంతమంది భక్తులకు చెట్టుకు తాడుతో ఉరివేసుకొని వేలాడుతున్న మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.మృతుడు దాదాపు 20 నుంచి 28 సంవత్సరాల వయస్సు గల యువకుడు అయి ఉండవచ్చునని భావిస్తున్నారు.సంఘటన ఆధారాలు సేకరించి అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తామని పోలీసులు వెల్లడించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నూతన ప్రెస్ అకాడమీ చైర్మన్ కి సన్మానం



కాల్వ శ్రీరాంపూర్ ,( ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 25 : తెలంగాణ రాష్ట్ర నూతన ప్రెస్ అకాడమీ చైర్మన్ గా కె శ్రీనివాసరెడ్డిని ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటుకూరి మల్లేష్ ఆదివారం రోజున హైదరాబాద్ తమ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు ఈయన ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈయన వెంట ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు తదితరులు ఉన్నారు

## అనారోగ్య కారణాలతో వృద్ధురాలి ఆత్మహత్య



జమ్మికుంట, ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి): అనారోగ్య కారణాలతో ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది..ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అనారోగ్య కారణాలతో లక్ష్మాజిపల్లి గ్రామానికి చెందిన కోడూరి మదనమ్మ,70 సం. లు అనే వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకోగా ఆమె కొడుకు కోడూరు సదానందం ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా
# భక్తుల మొక్కలు నైవేద్యాలు



బీరుపూర్, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండల కేంద్రంలోని ఆదివారం రోజున పోచమ్మ బోనాల పండుగ సందడి సందర్భంగా పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక బోనాలతో నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. అమ్మవారికి పసుపు కుంకుమ పువ్వులు పండ్లు సమర్పించి కోళ్లు కోసి కల్లు బెల్లం పాకంతో మొక్కులు చెల్లించి ఆనందోత్సాహాలతో తీర్థ ప్రసాదాలు ఇచ్చి పుచ్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో మొక్కలు తీర్చుకుని అమ్మవారి సేవలో నిమగ్నమయ్యారు.

# అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా

**మితిమీరి పోతున్న ఇసుక స్మగ్లర్ల ఆగడాలు**
**మూలవాగులోనే సన్నాపు ఇసుకను జాలిపడుతున్న వైనం**





కోనరావుపేట, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. మూలవాగును ఆనుకొని ఉన్న మండలంలోని నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్, వెంకట్రావుపేట, నిజామాబాద్, బావుసాయిపేట, మామిడిపల్లి, కనగర్తి,సుద్దాల గ్రామాల నుంచి ప్రతి రోజు ఆర్ధరాత్రి వేళ ఇసుకను అక్రమంగా తరలిస్తూ లక్షల రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి ఇసుక స్మగ్లర్లు గండి కొడుతున్నారు. అంతేకాకుండా కొందరు ఇసుక స్మగ్లర్లు మూలవాగులోనే విద్యుత్ కనెక్షన్ ఇచ్చుకుని మోటార్ జాలి సహాయంతో ఇసుకను జాలి పట్టి, సన్నపు ఇసుకను సుమారు పదివేల రూపాయలకు ఒక్క ట్రిప్పును అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ,ఇసుక స్మగ్లర్ల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి.ఇసుకను అక్రమంగా గ్రామాల్లోకి తరలిస్తోన్న క్రమంలో వాహనాలు అతి వేగంగా నడపుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. విక్కుర్తి లచ్చయ్య రైతు మా ఊరు నిమ్మపల్లి నాకు మూలవాగును అనుకొని మూడెకరాల పొలం ఉంది. నిత్యం ట్రాక్టర్లతో నా పొలం కిందనే ఉన్న ఇసుకను ఎత్తుకు పోతున్నరు. దీంతో బోర్లు ఎత్తిపోయి,వ్యవసాయ బావుల్లో నీళ్లు ఉండడం లేదు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలి.

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు!

రాయికల్, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) : కొడుకు పుట్టిన సంతోషం కొద్ది సేపు కూడా లేకుండా పోయింది ఆ తల్లి దండ్రులకు. తమకు కొడుకు పుట్టాడని ఆనందించే లోపే అనారోగ్యం రూపంలో చిన్నారిని విధి వెంటాడింది. ఆ శిశువుకు రక్తంలో ఇన్ఫెక్షన్, ఊపిరితిత్తుల సమస్య ఉందని తెలిసి, తల్లడిల్లిపోయారు ఆ తల్లదండ్రులు. వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి వైద్యం చేయించారు.. కానీ పేద కుటుంబం కావడంతో డిశ్చార్జి సమయానికి బిల్లు చెల్లించలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు ఆ తల్లి దండ్రులు.. వివరాలు ఇలా ఉన్నాయి... రాయికల్ మండలంలోని చింతలూరుకు చెందిన కదుర్ల రవి-సుమ దంపతులకు సుమారు గత పక్షం రోజుల క్రితం రాయికల్ ప్రభుత్వ ఆస్పత్రిలో మగ బిడ్డ పుట్టాడు. కానీ పుట్టిన బిడ్డ ఏడవకపోవడంతో ఆందోళన చెందిన వారు మెరుగైన వైద్యం కోసం జగిత్యాలలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స అందించే క్రమంలో బాబుకి ఫిట్స్ వచ్చింది. దీంతో వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు దవాఖానాకు తరలించారు. అక్కడ చికిత్స అందించగా ప్రాణాలైతే దక్కాయి.. కానీ కుమారుడు డిశ్చార్జి అవ్వాలంటే రూ.7 లక్షల బిల్లు చెల్లించాలి. చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితుల్లో ఆ నిరుపేద తల్లిదండ్రులు సాయం కోసం సోషల్ మీడియాను ఆశ్రయించారు. కొంత మంది దాతలు రూ.లక్ష వరకు అందించినట్లు తండ్రి రవి తెలిపాడు. మిగతా డబ్బుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కాగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఇతర దాతలు స్పందించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు. తమకు సాయం చేయాలనుకునేవారు 83749 15527 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని వేడుకుంటున్నాడు. అకౌంట్ నంబర్ ఎస్బీఐ 62116780748, ఐఎఫ్సీఐ కోడ్ ఎస్బీఐఎన్0020264 ద్వారా దాతలు సహాయం చేయాలని కోరుతున్నారు.





# ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



జమ్మికుంట, ఫిబ్రవరి25( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వారం రోజులపాటు జరిగిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం తో ముగిశాయి. ఈ వేడుకలు షోడశ బ్రహ్మోత్సవంలో చివరి రోజు ఉదయం మహా పూర్ణహుతి స్వామి వారికీ అభిషేకములు నిర్వహించారు... రాత్రి ద్వాజావారోహనం, కుంభప్రోక్షణ, ధ్వాదశారదన, శ్రీ పుష్పయాగం, సప్తవర్ణాలు, ఏకాంతసేవ, యాజమాన్య ఆశీర్వచనం, ఆచార్య సన్మానం, ఉత్సవ పరిసమాప్తి జరిపారు..ఈ ముగింపు వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. చక్రస్నానం జరుగుతున్నంతసేపు శ్రీమన్నారాయణ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ..మహా పురుహూతి చక్రస్నానం వసంతోత్సవం అనంతరం పండితుల సన్మానం మహాదాశీర్వాదాలతో ఉత్సవాలు ముగించారు...



## మెట్ పల్లి బిసి సంక్షేమ సంఘం కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పోతు సత్యనారాయణ నియామకం.

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి బీసీ సంక్షేమ సంఘం పోరిటల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పోతు సత్యనారాయణ ను నియమించినట్లు బీసీ నాయకులు తెలిపారు. ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాస్ గౌడ్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండభేరి నరేష్ ల ఆదేశాలు మేరకు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లుఈ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగాఎన్నికైన సత్యనారాయణ ను పలువురు అభినందించారు. తనను ఎన్నిక చేసినందుకు జాతీయ అధ్యక్షులకు జిల్లా అధ్యక్షులకు వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు బొమ్మల శంకర్, తుమ్మనపల్లి రాజు, అంగరి శేఖర్,బండి,నాగరాజు ,గంగోని సురేష్ తదితరులు పాల్గొన్నారు .

